క్లుప్తంగా

వెంట వెంటనే బిడ్డలను కనొద్దు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాస్ మీడియా అధికారిణి ప్రమీలాదేవి

కర్నూలు(హాస్పిటల్): వెంట వెంటనే బిడ్డలను కనడం ఆరోగ్యానికి ఇబ్బందికరమని మాస్ మీడియా అధికారిణి ప్రమీలాదేవి చెప్పారు. మహిళా ప్రాంగణంలో జరుగుతున్న ఆశాల శిక్షణా కార్యక్రమంలో సోమవారం ఆమె పాల్గొని ప్రసంగించారు. ఐయూడీ ఎలా వేయించుకోవాలి, ఏ వయస్సు వారు వేయించుకోవాలి, వాటి వల్ల కలుగు ప్రయోజనాలు, బిడ్డ బిడ్డకు జన్మనిచ్చేందుకు ఎంత సమయం తేడా ఉండాలన్న విషయాలను విపులంగా వివరించారు. మాతృమరణాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ వి. పద్మావతి మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాధులు, చిన్నతనంలో వివాహాలతో కలిగే నష్టాలు, పోషకాహార విలువల గురించి వివరించారు. కార్యక్రమంలో డీపీహెచ్ఎన్ ఇందిరాదేవి, సూపర్ వైజర్ స్టాఫ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కర్నూలు(అగ్రికల్చర్): విద్యుత్ లైన్ల మెయిన్‌టెనెన్స్ వర్కులు చేపడుతుండటంతో ఈ నెల 23న నగరంలోని కొన్ని ప్రాంతాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా బంద్ చేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. ఓల్డ్ టౌన్ సెక్షన్ పరిధిలోని ఒకటో పోలీస్ స్టేషన్ ఏరియా, గీత మందిర్ ప్రాంతం, దండిగేరి, ఉస్మానియా కాలేజీ రోడ్డు, ఒకటో పోలీస్ స్టేషన్ రోడ్డు, కుమ్మరి స్ట్రీట్ రాంబొట్ల దేవాలయం ఏరియా, చిత్తారి వీధి, ఓల్డ్‌టౌన్ ఏరియాకు విద్యుత్ సరఫరా బంద్ చేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

సీపీఎం అభ్యర్థి నామినేషన్ దాఖలు

కర్నూలు(సెంట్రల్): సీపీఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థిగా డి.గౌస్‌దేశాయ్ అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం ఉదయం సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు చెన్నమ్మ సర్కిల్ నుంచి కృష్ణానగర్ మీదుగా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్వో, జేసీ నారపురెడ్డి మౌర్యకు ఆమె కార్యాలయంలో నా మినేషన్ పత్రాలు అందించారు. అంతకుముందు ర్యాలీలో భాగంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే ఎంఏ గపూరు, సీపీఎం రాష్ట్రకార్యవర్గ సభ్యులు కె.ప్రభాకర్, రాంభూపాల్, రాష్ట్ర నాయకులు ఓబులు, ధనలక్ష్మి, పి.నిర్మల, సీపీఐ నాయకుడు కె.జగన్నాథం, కాంగ్రెస్ నాయకుడు జె.లక్ష్మీనరసింహ పాల్గొన్నారు.

మళ్లీ విజయం మీదే

- పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని నామినేషన్ దాఖలు
- భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు
- ఆల్‌దిబెస్ట్ చెప్పిన అభిమానులు
- జనజాతరను తలపించిన ర్యాలీ
- రెపరెపలాడిన వైఎస్సార్‌సీపీ జెండాలు



కాటసాని రాంభూపాల్‌రెడ్డి నామినేషన్ దాఖలుకు భారీగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



కాటసానికి ఆల్‌దిబెస్ట్ చెబుతున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులు



హారతి పడుతున్న మహిళలు



ర్యాలీలో కాటసానికి గజమాల వేస్తున్న దృశ్యం

కల్లూరు: వైఎస్సార్‌సీపీ పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమం సోమవారం అట్టహాసంగా సాగింది. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. స్వగృహం నుంచి ప్రారంభమైన ర్యాలీ కల్లూరు చెన్నమ్మ సర్కిల్, పాత కల్లూరు, ఈద్గా, ఆనంద్ థియేటర్, హంద్రీ కాజ్‌వే, కిసాన్ ఘాట్ మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. వేలాదిగా తరలివచ్చిన జనానికి కాటసాని ఓపెన్ టాప్ వాహనంపై నుంచి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. దారిపొడవునా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మళ్లీ విజయం మీదేనని ఆయనకు ఆల్‌ది బెస్ట్ చెప్పారు. అభిమాన జన సంద్రం మధ్య జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న తర్వాత కాటసాని కుటుంసభ్యులతో కలిసి పాణ్యం నియోజకవర్గ ఆర్వో/జేసీ నారపు రెడ్డి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ర్యాలీకి ముందు కాటసాని తన స్వగృహంలో సర్వమత ప్రార్థనలు, ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ఓపెన్ టాప్ వాహనంపై తన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ, తనయుడు కాటసాని శివనరసింహారెడ్డి, కుమార్తెలు మాధవీలత, దేదీప్యరాణి తదితర కుటుంబ సభ్యులతో కలిసి ర్యాలీగా బయలుదేరిన కాటసాని రాంభూపాల్‌రెడ్డికి కల్లూరు చెన్నమ్మ సర్కిల్ దగ్గర పార్టీ నాయకులు, అభిమానులు క్రేన్ సహాయంతో భారీ గజమాల వేశారు. అలాగే కర్నూలు మెడికల్ కళాశాల దగ్గర రెండు క్రేన్‌లతో భారీ గజమాలలు వేసి అభిమానం చాటుకున్నారు. ఆనంద్ థియేటర్ సమీపంలో హంద్రీ నది బ్రిడ్జి వద్ద చిన్నారులు ప్రత్యేకంగా 'ఆల్ ది బెస్ట్ కాటసాని సార్' అని స్వాగతం పలికారు. నిప్పులు చెరిగే ఎండను సైతం లెక్క చేయకుండా పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నామినేషన్ దాఖలు అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని విలేకరులతో మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రి ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాన్ ప్రభంజనం ఖాయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే పాణ్యంలో తనను గెలిపిస్తాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ రాజకీయా పార్టీ చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలు, కులాలు, మతాలు, రాజకీయాలు చూడకుండా పథకాలు అందిస్తున్నామన్నారు. గ్రామ/వార్డు సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ఇంటి వద్దే అన్ని రకాల సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేగా ఇప్పటికే పాణ్యం నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేశానన్నారు. మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. మల్లికార్జున రిజర్వాయర్‌తో కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల మండలాలకు తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డికి ప్రజల్లో ఉన్న ఆదరణ చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. జీవితాంతం నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాటసాని శివనరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ప్రభుత్వంలో ప్రతి గడపకు మేలు చేకూరిందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ఫ్యాన్‌కు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో కల్లూరు అర్బన్, కల్లూరు గ్రామీణ, ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల మండలాలకు చెందిన నాయకులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, కార్పొరేటర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటేస్తే సంక్షేమ పథకాలు గల్లంతు



బంగారు పేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఇంతియాజ్.చిత్రంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు సిద్రా సత్యనారాయణమ్మ, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి



2వ వార్డులో ఇంతియాజ్, ఎస్వీకి స్వాగతం పలుకుతున్న యువత

- ఎన్నికల ప్రచారంలో కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్

కర్నూలు (టౌన్): తెలుగుదేశం నాయకుల మాటలు నమ్మి వారికి ఓటు వేస్తే జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గల్లంతవుతాయని వైఎస్సార్‌సీపీ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ అన్నారు. పేదల జీవితాల్లో మార్పులు జగనన్న పాలన ద్వారానే సాధ్యమన్నారు. సోమవారం స్థానిక 13 వ వార్డులో కార్పొరేటర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికీ ఇంతియాజ్ కార్యక్రమం చేపట్టారు. కర్నూలు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సాఆర్ సీపీ కర్నూలు పార్లమెంట్ డిప్యూటీ రీజినల్ కో–ఆర్డినేటర్ ఎస్వీమోహన్ రెడ్డి, పార్టీ అధ్యక్షురాలు సిద్రా సత్యనారాయణమ్మతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. వైఎస్సార్‌సీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వచ్చే ఎన్నికల్లో ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఇంతియాజ్ మాట్లాడుతూ జగనన్న పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గెలవలేమనే చంద్రబాబు అన్నిపార్టీలను కలుపుకొని పోటీ చేస్తున్నారన్నారు. గతంలో ఆయన 600 హామీలు ఇచ్చి ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఈ విషయం ప్రజలు ఎప్పటికీ మరువరన్నారు. ఇప్పుడు 6 హామీలతో ప్రజల్లోకి వస్తున్న చంద్రబాబుకు 2019 ఎన్నికల ఫలితాలే పునరావృతమవుతాయని చెప్పారు.

పార్టీలో చేరిన 6వ వార్డు మహిళలు

నగరంలోని 6 వ వార్డుకు చెందిన మహిళలు వైఎస్సార్‌సీపీలో చేరారు. కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్ వారిని సాదరంగా ఆహ్వానించారు. క్లస్టర్ ఇన్‌చార్జ్ మహబూబ్‌బాషా, పార్టీ నాయకులు నయిమ్ సేతు ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. అలాగే యునాని వైద్యులు సోమవారం కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్‌ను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎన్నికల్లో అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

టీడీపీకి ఓటు వేస్తే 4 శాతం రిజర్వేషన్లు రద్దు

తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తారని కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక 2 వవార్డు పరిధిలోని పెద్దమార్కెట్, గడియారం ఆసుపత్రి ప్రాంతాల్లో గడప గడపకు ఇంతియాజ్ కార్యక్రమం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీమోహన్ రెడితో పాటు ఆయన ప్రతి వీధి తిరిగారు. చిరు వ్యాపారులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు.

రాజకీయాల్లో నిజమైన హీరో జగనన్న

రాజకీయాల్లో నిజమైన హీరో వైఎస్ జగనన్న అని కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్ అన్నారు. సోమవారం నరసింగరావు పేటలోని పార్టీ నగర కార్యాలయంలో మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, నాయకులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, రమేష్‌బాబుతో పాటు 100 మంది చిరంజీవి అభిమానులు పార్టీలో చేరారు. వారందరికీ ఇంతియాజ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిరంజీవి అభిమానులు తనను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. శివకుమార్ మాట్లాడుతూ చిరంజీవి అభిమానుల సంఘం అధ్యక్షుడు, అభిమానిగా 30 ఏళ్ల పనిచేసిన తనకు జగనన్న పాలన నచ్చడంతో పార్టీలో చేరానన్నారు.



మెగాస్టార్ చిరంజీవి అసోసియేషన్ నాయకులు, అభిమానులకు పార్టీ కండువా కప్పి అభినందిస్తున్న కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కర్నూలు(హాస్పిటల్): వడదెబ్బ తగలకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని హెచ్ఈఈఓ శ్రీనివాసులు, డిప్యూటీ డెమో చంద్రశేఖర్‌రెడ్డి చెప్పారు. సోమవారం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వడదెబ్బ, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విపులంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎక్కువగా ద్రవ పదార్థాలు తాగాలని, మంచి నీటిని ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. కూరగాయలు ఎక్కువగా తినాలని, మాంసాహారాలు తగ్గించాలని, గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఎండతీవ్రతకు తట్టుకోలేరని, వారిని బయట ఎక్కువగా తిప్పకూడదని చెప్పారు. వేసవి కాలంలో నూలుదుస్తులు ధరించాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చ కండువా తీసేస్తే అభివృద్ధి కనిపిస్తుంది

డోన్: పచ్చ కండువా కప్పుకున్నందుకే కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డికి పచ్చ కామెర్లు సోకి డోన్‌లో జరిగిన అభివృద్ధి కనిపించడం లేదని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రెండు సార్లు స్వర్గీయ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఓటమికి కారణమైన టీడీపీ కండువా కప్పుకునేందుకు కోట్ల సిగ్గు ఉండాలన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కోట్ల కుటుంబాన్ని నమ్ముకుని వేలాది కుటుంబాలు బలైన సంగతిని కోట్ల మరిచిపోవడం విచారకరమన్నారు. సోమవారం డోన్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం పాతబస్టాండ్‌లో జరిగిన అశేష ప్రజావాహిని ఉద్దేశించి మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో కోట్ల, కేఈ వర్గీయుల ఆధిపత్య పోరుకు వందలాది మందిని బలితీసుకొని వారి భార్యలను వితంతువులను చేశారని బుగ్గన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చంద్రపల్లె, ఆలంకొండతో పాటు దేవనకొండ మండలాల్లోని అనేక గ్రామాల్లో వారి ఆధిపత్య మూలంగా వేలాది మంది హతమైన సంగతి ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. కోట్ల, కేఈ కుటుంబాలను అనేక ఎన్నికల్లో గెలిపించి అందలం ఎక్కించినా ప్రజల సమస్యలను వారు పట్టించుకోలేదన్నారు. బైపాస్ క్రాస్ రోడ్లలో ప్రమాదాలు జరిగి నిత్యం అనేక మంది ప్రాణాలు కోల్పోతుంటే వాటి నివారణకు ఏమి చర్యలు తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సబ్‌కోర్టు, టీటీడీ కళ్యాణ మండపం, రెవెన్యూ డివిజన్, హైవేపై రూ.70 కోట్లతో ఫ్లైఓవర్లు, సర్వీస్ రోడ్లు నిర్మించామన్నారు. రూ.3వేల కోట్లతో పులివెందుల తర్వాత రాష్ట్రంలో నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వాసుపత్రితో పాటు రోడ్లు, భవనాలు, పార్కులు, నగరవనాలు, స్విమ్మింగ్ పూల్లు, పాలిటెక్నిక్, రెసిడెన్షియల్ స్కూళ్లు, కళాశాలలు, గొర్రెల పెంపకం శిక్షణ కేంద్రం, డ్రైవర్ల శిక్షణ కేంద్రం లాంటివి ఏర్పాటుచేసిందెవరని కోట్ల, కేఈ కుటుంబాలను మంత్రి బుగ్గన నిలదీశారు.

మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయండి

కర్నూలు(సెంట్రల్): కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జరుగుతున్న మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె పనులను పరిశీలించారు. ఆమె వెంట డీఆర్వో కె.మధుసూదన్‌రావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేష్, డీఈ రవిచంద్ర ఉన్నారు.

పదిలో మెరిశారు

- ఉత్తమ మార్కులు సాధించిన ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు



ప్రతిభ చూపిన విద్యార్థులతో రవీంద్ర విద్యా సంస్థల చైర్మన్ తదితరులు



విద్యార్థులతో భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ మధుకుమార్, తదితరులు



ఉత్తమ విద్యార్థులకు అభినందిస్తున్న కేవీఆర్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి



మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులతో శ్రీలక్ష్మీ సిబ్బంది



విజయకేతనం చూపుతున్న నారాయణ విద్యార్థులు, ప్రిన్సిపాల్స్



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న శ్రీచైతన్య స్కూల్ ఏజీఎం సురేష్‌కుమార్



మాంటిస్సోరి విద్యార్థులు వర్షిణి,ఫాతిమా,రుతిక



మహేష్ రెడ్డి, సాయి ఉషాశ్రీ (ప్రతిభ స్కూల్)

కర్నూలు(సిటీ): పదో తరగతి ఫలితాల్లో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థుల హవా కొనసాగింది. సోమవారం పాఠశాల విద్యా కమిషనర్ సురేష్‌కుమార్ విజయవాడలో పది ఫలితాలు విడుదల చేశారు. గతేడాదితో పోల్చితే ఈసారి ప్రైవేట్ స్కూళ్లలో కూడా ఫలితాల శాతం పెరిగింది. 3,375 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు.

కేశవరెడ్డి .. తమ విద్యార్థులు పదిలో ఉత్తమ మార్కులతో పాసైనట్లు ఆ స్కూళ్ల వ్యవస్థాపకులు ఎన్.కేశవరెడ్డి తెలిపారు. ఎస్.సాయి స్వతేజ్ 597 మార్కులు, ఎస్.ప్రశాంత్ 596, కె.భావన 596, ఎస్.రజియా సుల్తానా 596, ఎస్.జయాన్ 595, ఎన్.రోషిని 594, సుగంధినిరెడ్డి 593, జి.రోహిణి 593, జీవనశ్రీ 593, భార్గవి 592, శ్రీలాస్య 590 మార్కులు సాధించారన్నారు. వీరితో పాటు మరి కొంత మంది ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులయ్యారన్నారు.

శ్రీచైతన్య.. తమ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పదిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు ఏజీఎం సురేష్ కుమార్ తెలిపారు. స్కూల్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కె.వాసవి ప్రియా 596 మార్కులు, గాండ్ల హరిక 596, షేక్ రోషిణి 596 మార్కులు సాధించారన్నారు. వీరితో పాటు 596 మార్కులకుపైగా 3, 595 ఇద్దరికి, 594 మార్కులు ఐదుగురికి, 592 మార్కులు ఇద్దరికి, 591 మారులు నలుగురు, 590 మార్కులు 9 మందికి, 590 మార్కులకుపైగా 34 మంది, 580కిపైగా 92 మంది, 570కిపైగా 173 మంది, 550కిపైగా మార్కులు సాధించిన వారు 324 మంది ఉన్నారన్నారు.

రవీంద్ర.. తమ విద్యార్థులు పదిలో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులయినట్లు ఆ విద్యా సంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య, చైర్మన్ జి.వి.ఎం మోహన్‌కుమార్ తెలిపారు. ఆ విద్యా సంస్థలో జరిగిన అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యోగేంద్రనాథ్ రెడ్డి 594 మార్కులు, ఎస్.శివరామకృష్ణ 593, సాయి సుశ్రిత వైష్ణవి 592, ఎం.సాయిశ్రీరెడ్డి 591 మార్కులు సాధించారన్నారు. వీరితో 575 మార్కులకు పైగ 29 మంది, 550కిపైగా 55, 500కిపైగా 91 మంది విద్యార్థులు సాధించారన్నారు.

కేవీఆర్.. తమ విద్యార్థులు మెరుగైన మార్కులతో ఉత్తీర్ణులైనట్లు ఆ స్కూల్ కరస్పాడెంట్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆ స్కూల్‌లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తస్నీన్ 586 మార్కులు, అదిబా 585, సానియా 584, అఫీయా ఇఫత్ 558, రమన తరుణం 557, జగత్ విఖ్యాత్ సాయి 517, అబ్దుల్ షాహిద్ 507 మార్కులు సాధించారన్నారు.

నారాయణ.. తమ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఫలితాలు సాధించినట్లు ఏజీఎం రమేష్‌కుమార్ అన్నారు. వెంకటరమణ కాలనీలోని ఆ స్కూల్ బ్రాంచ్‌లో విద్యార్థులను అభినందించారు. సి.కేదరేశ్వర 595, సి.అజయ్‌కుమార్ 595, టి.హరిత 594, శ్లోక 594, ఎం.ఇందిర ప్రియదర్శిని 594, ఎం.వైభవి 594. కేవీ లోహిక 594 మార్కులు సాధించారన్నారు. వీరితో పాటు 593 మార్కులకుపైగా ఇద్దరు, 590కిపైగా 26 మంది, 550కిపైగా 259 మంది, 500 మార్కులకుపైగా 441 మంది విద్యార్థులు సాధించినట్లు వెల్లడించారు.

మాంటిస్సోరి.. తమ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు పదిలో ఉత్తమ మార్కులు సాధించినట్లు ఆ విద్యా సంస్థల డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఆ స్కూళ్లలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యానగర్ బ్రాంచ్‌కి చెందిన కె.ఎస్.ఎస్ వర్షిణి 595 మార్కులు, డి.ఫాతిమా 594, రుతిక 593 మార్కు లు సాధించారన్నారు. వీరితో పాటు 550 కిపైగా 49 మంది, 500కిపైగా 87 మంది విద్యార్థులకు మార్కులు రావడంతో హెచ్ఎంలు స్వర్ణలత, రమాజ్యోతి, మీనాక్షి విల్సన్‌లను అభినందించారు.

భాష్యం.. కృష్ణానగర్ బ్రాంచ్‌కి చెందిన తమ విద్యార్థులు పదిలో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ మధుకుమార్ తెలిపారు. ఈఠ్రా విఘ్నేష్ 552, సాయిచరణ్ 551, మధులిఖ 550 మార్కులు సాధించారన్నారు. 550కిపైగా ముగ్గురు, 500 కిపైగా 18 మంది మార్కులు సాధించారన్నారు. అలాగే డాక్టర్స్ కాలనీలోని భాష్యం స్కూల్‌లో ఎ.యమునా భార్గవి అనే విద్యార్థినికి 594 మార్కులు వచ్చాయని ఆ బ్రాంచ్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు.

ప్రతిభస్కూల్ .. తమ విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులు పదిలో ఉత్తమ మార్కులు సాధించారని డైరెక్టర్ అరుణాచలం రెడ్డి తెలిపారు. వి.సాయిఉషాశ్రీ 589, మనోజ్ 586, హర్షియా అంజుమ్ 559, మహేష్‌రెడ్డి 558, లిఖిత 555, జ్వాలాశ్రీ 552 మార్కులు సాధించారన్నారు.

సాయి సుబ్బయ్య రవీంద్ర.. స్థానిక మాధవీనగర్, రెవెన్యూ కాలనీల్లోని తమ స్కూళ్ల విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారని కరస్పాండెంట్ పి.బి.వి.సుబ్బయ్య తెలిపారు. అబ్దుల్ వహాబ్ 576 మార్కులు, ఉదయ్ తేజ 576, సబీన 571, చరణ్ తేజ రెడ్డి 570, శివకుమార్ 568, రాజ ప్రణీత 563, హేమలత 539, మాలిక్‌బాషా 549, నిఖితేశ్వర్ రెడ్డి 543, హేమలత 539, రీతుడయాస 530 మార్కులు సాధించారన్నారు.

శ్రీలక్ష్మి.. తమ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయులు ఎల్.మాధవీలత తెలిపారు. 120 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు వచ్చాయన్నారు. సయ్యద ఫయిజా సారా 594 మార్కులు, ఎం.లాస్య శ్రీ 592, సబా ఫాతిమా 589, చంద్రిక 585, వైభవ్ 584, లిఖిత్ 581, రజిత, అధీన 576 మార్కులు సాధించారన్నారు.

సర్వేపల్లి.. తమ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ పి.శేషన్న తెలిపారు. జి.జోషిత 580, కుశల్‌కుమార్ 579, ప్రణీత్‌కుమార్ 577, నిషాంత్ 571, తరుణాచారి 571 మార్కులు తెచ్చుకున్నారన్నారు.

నాలుగో రోజు ఆరు నామినేషన్ల దాఖలు

కర్నూలు (టౌన్): కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసేందుకు సోమవారం ఆరుగురు అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి భార్గవ్‌తేజకు నామినేషన్లు అందజేసి ప్రతిజ్ఞ చేశారు. నామినేషన్లు సమర్పించిన వారిలో సంధ్యపోగు రాఘవేంద్ర (సూపర్ రేంజర్స్ పార్టీ, సంకల్‌బాగ్, నరసింగరావుపేట), నౌషాద్ (స్వతంత్ర్య అభ్యర్థి, నరసింగరావు పేట) ఏపీ రామయ్య యాదవ్ (జాతీయ సమ సమాజం పార్టీ, దిన్నె దేవరపాడు), హుస్సేన్ పీరాన్ సాహెబ్ (స్వతంత్ర్య అభ్యర్థి, బంగారు పేట), షేక్ ఇంతియాజ్ బాషా (స్వతంత్ర్య అభ్యర్థి, గనీగల్లీ), నాగేంద్ర (స్వతంత్ర్య అభ్యర్థి, బాబా బృందావన్ నగర్) ఉన్నారు. ఇప్పటి వరకు కర్నూలు అసెంబ్లీకి 17 మంది తమ నామినేషన్లు దాఖలు చేశారు.

మైనారిటీ హాస్టల్‌లో వంద శాతం ఉత్తీర్ణత

కర్నూలు(అర్బన్): నగరంలోని మైనారిటీ ప్రీమెట్రిక్ బాలికల వసతి గృహంలో పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం మంది విద్యార్థినులు ఉత్తీర్ణులైనట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సునీల్‌కన్నా చెప్పారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023–24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలకు హాజరైన ఏడు మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఇందులో దూదేకుల నసీమా 527, షేక్ షమీనా 516 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయన అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులతో పాటు వసతి గృహ సంక్షేమాధికారిణి బి. పుష్పాంజలిని ప్రత్యేకంగా అభినందించారు.

కొత్త వ్యక్తులకు కాంగ్రెస్ టికెట్లు ఇవ్వడం బాధాకరం

కర్నూలు(సెంట్రల్): 20–30 సంవత్సరాలు పా ర్టీ కోసం కష్టపడిన వారికి కాకుండా కొత్త వ్యక్తులకు టిక్కెట్లు ఇవ్వడం బాధాకరమని డీసీసీ అధ్యక్షుడు కె.బాబురావు అన్నారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకటించిన అభ్యర్థులందరూ కొత్త వారేనన్నారు. ఆలూరు, ఆదోని సీట్ల ప్రకటనకు తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

In the Court of The Hon'ble 1st Addl. Junior Civil Judge, Kurnool.
Original Suit 97/2020
Andhra Bank, Venkata Ramana Colony Branch, Kurnool city, rep by its senior Manager. .. Plaintiff
-Versus-
M/S. S.S. Computers Kurnool, rep by its Partners And others ..Defendant
Notice to Defendant No. 1,2,3 & 4

1. Mr. K.Raja Ramana & Mrs. B. Shiva Naga Sowmya Deepthi situated at Door No.40/421-31, Shop No.1, Bhaskar Nagar, Kurnool (D1)
2. K.Raja Ramana S/o K.Venkateswara Rao, aged about 45 years, Hindu, Flat No.501, Samera Hills, Chanikyapuri Colony, Kurnool City, Managing Partner of M/S. S.S. Computers, Kurnool (D2)
3. B. Shiva Naga Sowmya Deepthi, Flat No.501, Samera Hills, Chanikyapuri Colony, Kurnool City, Managing Parter of M/S. S.S. Computers, Kurnool (D3)
4. Akepoogu Daniel S/o. Late A. Balasundaram, aged about 45 years, R/o. H.No. 40/447-22-b, Gipson Colony, Kurnol City (D4) ..DEFENDANTS

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదుల నుండి దావా మొత్తం రూ.5,58,609/–లు ఇందుపైన వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో 1,2,3,&4 ప్రతివాదులైన మీకు ఏమైన అక్షేపణలు ఉన్న యెడల 07.05.2024 తేది ఉదయం 10:30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

జి.యస్.విజయ భాస్కర్ రెడ్డి, యస్.శ్రీదేవి, వాది పరం అడ్వకేట్స్,
H.No. 87-1077, Ganesh Nagar, Nandyal Road, Near Partha Sarathi Towers, KURNOOL.
Cell: 93479 28866, 99854 74567